# 3. ఉత్పత్తి-ఉపాధి

1. ఎక్కువగా సహజ ప్రక్రియలు ఉపయోగించి ఏ రంగంలో వస్తువుల్ని ఉత్పత్తి చేస్తారు?

ఎ) ద్వితీయ  బి) ప్రాథమిక  సి) తృతీయ  డి) ద్వితీయ, తృతీయ

2. స్థూల జాతీయోత్పత్తి అనేది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన దేని మొత్తం విలువ?

ఎ) అన్ని అంతిమ వస్తువులు, సేవలు

బి) విదేశాల్లో, దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులు

సి) విదేశాల నుంచి, దేశంలో పొందిన సేవల మొత్తం

డి) ఏవీకావు

3. 2009-10లో స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం వాటా?

ఎ) 10-20 శాతం  బి) 20-40 శాతం  సి) 30-40 శాతం  డి) 50-60 శాతం

4. 2011 లెక్కల ప్రకారం భారత దేశంలో పని చేస్తున్న వారి (శ్రామికులు) సంఖ్య

ఎ) 56 కోట్లు  బి) 46 కోట్లు  సి) 36 కోట్లు  డి) 25 కోట్లు

5. ఏ రంగంలోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చేయలేరు?

ఎ) పారిశ్రామిక  బి) వ్యవసాయ  సి) సేవా  డి) వాణిజ్య

6. ఏ రంగంలో కార్మికులకు ఉద్యోగ భద్రత అధికంగా ఉంది?

ఎ) అవ్యవస్థీకృత  బి) వ్యవసాయ రంగం

సి) వ్యవస్థీకృత  డి) మిశ్రమ

7. భారతదేశ కార్మికుల్లోఅధిక శాతం ఏ రంగంలో పని చేస్తున్నారు?

ఎ) అవ్యవస్థీకృత  బి) వ్యవస్థీకృత

సి) చిన్నతరహా పరిశ్రమలు  డి) గ్రామీణ కుటీర పరిశ్రమలు

8. మహిళలు అధిక శాతం ఏ రంగంలో ఉపాధి పొందుతున్నారు?

ఎ) పారిశ్రామిక  బి) సేవా  సి) వ్యవసాయ  డి) రైల్వే

9. పత్తి______ ఉత్పత్తి, గుడ్డ ______ఉత్పత్తి

10. భారతదేశంలో ఆర్థిక సంవత్సరం అంటే______నెల నుంచి ______నెల వరకు ఉంటుంది.

11. మన ఆర్థిక వ్యవస్థలోని మూడు ప్రధాన రంగాలు ______,______,______

12. తోటల పెంపకం, గనుల తవ్వకం______రంగం పరిధిలోకి వస్తాయి.

13. వ్యవసాయ రంగంలోని అత్యధిక శాతం కార్మికులు ______ప్రాంతంలో నివసిస్తున్నారు.

14. 90 శాతం పట్టణ ప్రాంత పనివారు______, ______ రంగాల్లో ఉపాధి పొందుతున్నారు.

www.sakshieducation.com

## సమాధానాలు

1) బి; 2) ఎ; 3) డి; 4) బి; 5) బి; 6) సి; 7) ఎ; 8) సి; 9) సహజ, పారిశ్రామిక; 10) ఏప్రిల్, మార్చి; 11) వ్యవసాయ, పారిశ్రామిక, సేవా; 12) ప్రాథ మిక; 13) గ్రామీణ; 14) పారిశ్రామిక.

www.sakshieducation.com